సాక్షి
శుక్రవారం I
జూన్ I 16 I 2017

Portal Updates:
www.sakshieducation.com
→ AP & TS Budget 2017-18 and Economic Surveys 2016-17
→ APPSC Group-II Screening Test Final Key (EM & TM) Updated
→ Assistant Executive Engineer (Electrical) Posts at CGG, Hyderabad

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం



Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx

Send your Feedback to..sakshieducation@gmail.com

# ఆదాయ పన్నును రద్దు చేసిన వైస్రాయి?



ఎం. వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల

జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ
ప్రత్యేకం

## మాదిరి ప్రశ్నలు

**1.** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 'వందేమాతరం ఉద్యమం'ను ఏ సంవత్సరంలో నిర్వహించారు?
1) 1935 2) 1936
3) 1937 4) 1938

**2.** పరిపాలనా వైఫల్యం నెపంతో వెల్లస్లీ ఆక్రమించిన భూభాగం ఏది?
1) తంజావూరు 2) కశ్మీర్
3) జునాగఢ్ 4) ట్రావెన్‌కోర్

**3.** 'నవజీవన్ పత్రిక'ను గాంధీజీ ఎక్కడ స్థాపించారు?
1) వార్ధా 2) అహ్మదాబాద్
3) పల్లనార్ 4) బార్డోలీ

**4.** రజనీకాంత సేన్ జాతీయ భావాల దేశభక్తి గీతాలను ఏ భాషలో రచించారు?
1) తమిళం 2) బెంగాలీ
3) ఒరియా 4) మలయాళం

**5.** నాగార్జునసాగర్ నిర్మాణాన్ని ప్రారంభించిన ప్రధాని ఎవరు?
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) లాల్ బహదూర్‌శాస్త్రి
3) చరణ్‌సింగ్ 4) ఇందిరాగాంధీ

**6.** ఆచార్య ఎన్.జి. రంగా రైతుల పాఠశాలను ఎక్కడ స్థాపించారు?
1) జగ్గయ్యపేట 2) తెనాలి
3) నిడుబ్రోలు 4) చీరాల

**7.** ప్రపంచ మతాల పార్లమెంట్‌లో స్వామి వివేకానంద 1893 సెప్టెంబర్ 11న ఎక్కడ ప్రసంగించారు?
1) చికాగో 2) న్యూయార్క్
3) ఫ్లోరిడా 4) టెక్సాస్

**8.** 'ఇలాంటి ఒక వ్యక్తి నిజంగా మన మధ్య జీవించాడంటే రాబోయే తరాలు నమ్మలేవు' అని గాంధీజీని ఉద్దేశించి వ్యాఖ్యానించిన వారెవరు?
1) బెనిటో ముస్సోలినీ
2) స్టాలిన్ 3) ఆల్బర్ట్ ఐన్‌స్టీన్
4) అడాల్ఫ్ హిట్లర్

**9.** 'ఇండియన్ టార్జన్' అని పేరొందిన వారు?
1) కోడి రామమూర్తి
2) శిష్టా సోమయాజులు
3) దండమూడి రాజగోపాలరావు
4) వీరగంధం వెంకట సుబ్బారావు

**10.** స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఎం.ఎన్. రాయ్‌కు సహకరించిన వారెవరు?
1) భిల్లులు 2) ముజహిర్‌లు
3) కోలీలు 4) గోండులు

**11.** 1921లో గాంధీజీ కోస్తా ప్రాంత పర్యటన సందర్భంగా ఆయన ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించిన వారెవరు?
1) దుర్గాబాయి దేశ్‌ముఖ్
2) దువ్వూరి సుబ్బమ్మ
3) మాగంటి అన్నపూర్ణమ్మ
4) పొణకా కనకమ్మ

**12.** 'సామంత సంబంధ నిరోధక విధానం'ను రూపొందించిన వారెవరు?
1) కార్న్ వాలీస్ 2) రాబర్ట్ క్లైవ్
3) మార్క్వస్ ఆఫ్ హేస్టింగ్స్
4) వారన్ హేస్టింగ్స్

**13.** 'పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది' అన్నదెవరు?
1) రావి నారాయణరెడ్డి
2) డాక్టర్ సి. నారాయణరెడ్డి
3) రావూరి భరద్వాజ
4) కాళోజీ నారాయణరావు

**14.** 1929 ప్రజారక్షణ చట్టం ద్వారా బ్రిటిషర్లు ఎవరిని అక్రమ కేసులతో నిర్బంధించారు?
1) జాతీయ కాంగ్రెస్ నాయకులను
2) కమ్యూనిస్ట్ నాయకులను
3) ముస్లింలీగ్ నాయకులను
4) కేవలం భారతీయ పెట్టుబడిదారులను

**15.** రౌండ్ టేబుల్ సమావేశాల కోసం గాంధీజీ లండన్‌లో ఏ తేదీన అడుగుపెట్టారు?
1) 1931 సెప్టెంబర్ 12
2) 1930 అక్టోబర్ 12
3) 1932 ఆగస్టు 16
4) 1931 డిసెంబర్ 31

**16.** ఎన్.ఎం. జోషి 'ఏఐటీయూసీ'ని ఎప్పుడు స్థాపించారు?
1) 1921 2) 1920
3) 1919 4) 1918

**17.** కలకత్తా సుప్రీంకోర్టు తొలి ప్రధాన న్యాయమూర్తి ఎవరు?
1) ఎలిజా ఇంపే 2) అచిన్ లెక్
3) రాబర్ట్ సన్ 4) లార్డ్ మెకాలే

**18.** భారత రాజ్య కార్యదర్శి పదవిని ఏ చట్టం ద్వారా సృష్టించారు?
1) 1813 2) 1833
3) 1853 4) 1858

**19.** ప్రాంతీయ రాజ్యాలతో, రాజులతో సంబంధాల అధ్యయనానికి 'బట్లర్ కమిటీ'ని ఎవరు నియమించారు?
1) లార్డ్ ఇర్విన్ 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ కర్జన్ 4) లార్డ్ లిట్టన్

**20.** 'జీసస్ నాకు సందేశం ఇచ్చాడు. గాంధీ దాన్ని ఆచరణలో చూపించాడు' అని వ్యాఖ్యానించిన వారెవరు?
1) మదర్ థెరిసా
2) సర్ స్ట్రాఫర్డ్ క్రిప్స్
3) మార్టిన్ లూథర్‌కింగ్
4) నెల్సన్ మండేలా

**21.** భారత గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో ఒక న్యాయ నిపుణుడిని నియమించడాన్ని ఏ చార్టర్ చట్టం ద్వారా ప్రారంభించారు?
1) 1813 2) 1833
3) 1853 4) 1858

**22.** కింది వారిలో 1946 నాటి మంత్రిత్రయ రాయబారంలో సభ్యుడు కానివారెవరు?
1) ఎ.వి. అలెగ్జాండర్
2) అమెరీ 3) సర్ స్ట్రాఫర్డ్ క్రిప్స్
4) పెథిక్ లారెన్స్

**23.** 'మరాఠా' అనే ఆంగ్ల పత్రికను నిర్వహించిన జాతీయ నాయకుడు ఎవరు?
1) సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్
2) గోపాలకృష్ణ గోఖలే
3) బాలగంగాధర తిలక్
4) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్

**24.** రెండో ప్రపంచ యుద్ధంలో భారతదేశాన్ని బ్రిటన్‌కు భాగస్వామిగా ప్రకటించిన వారెవరు?
1) లార్డ్ లిన్‌లిత్‌గో
2) లార్డ్ వేవెల్ 3) లార్డ్ ఇర్విన్
4) లార్డ్ మౌంట్‌బాటన్

**25.** భారత పరిపాలనా వ్యవస్థలో పోర్ట్‌ఫోలియో విధానాన్ని ప్రవేశపెట్టిన వైస్రాయి ఎవరు?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) లార్డ్ డఫ్రిన్

**26.** ప్రాంతీయ భాషా పత్రికల స్వేచ్ఛను హరించడానికి లార్డ్ లిట్టన్ ఏ సంవత్సరంలో చట్టం రూపొందించారు?
1) 1876 2) 1875
3) 1874 4) 1878

**27.** 1936లో 'అఖిల భారత కిసాన్ సభ'ను ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) ఢిల్లీ 2) బొంబాయి
3) లక్నో 4) సూరత్

**28.** ఆర్.సి. దత్ 1899లో ఎక్కడ నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించారు?
1) సూరత్ 2) ఢిల్లీ
3) లక్నో 4) హరిపుర

**29.** 1846లో బ్రిటిషర్ల నుంచి కశ్మీర్‌ను రూ. కోటికి కొనుగోలు చేసిన వారెవరు?
1) రంజిత్‌సింగ్ 2) గులాబ్‌సింగ్
3) లాల్‌సింగ్ 4) హరిసింగ్

**30.** ఈస్టిండియా కంపెనీ ముద్రించే నాణేలపై మొగల్ చక్రవర్తి అధికార ముద్ర ఏ సంవత్సరం వరకు ఉంది?
1) 1835 2) 1836
3) 1837 4) 1838

**31.** వితంతు పునర్వివాహ చట్టాన్ని రూపొందించిన వారెవరు?
1) లార్డ్ వెల్లస్లీ
2) లార్డ్ విలియం బెంటింక్
3) లార్డ్ కానింగ్ 4) లార్డ్ డల్హౌసీ

**32.** ఆదాయ పన్నును రద్దు చేసిన వైస్రాయి ఎవరు?
1) నార్త్‌బ్రూక్ 2) సర్ జాన్ లారెన్స్
3) లార్డ్ రిప్పన్ 4) లార్డ్ కర్జన్

**33.** 'భగవద్గీత'ను ఇంగ్లిష్‌లోకి అనువదించిన వారెవరు?
1) సర్ జాన్ మార్షల్
2) సర్ విలియం జోన్స్
3) సర్ చార్లెస్ విల్కిన్స్ 4) పారిట్జర్

**34.** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 'ఫార్వర్డ్ బ్లాక్' పార్టీని ఎప్పుడు స్థాపించారు?
1) 1929 2) 1935
3) 1939 4) 1942

**35.** 'నీల్ దర్పణ్' గ్రంథకర్త ఎవరు?
1) సంతోష్ సింగ్ 2) దీనబంధు మిత్ర
3) బంకించంద్ర ఛటర్జీ
4) ముల్క్‌రాజ్ ఆనంద్

**36.** సరోజినీ నాయుడు 1925లో ఎక్కడ నిర్వహించిన భారత జాతీయ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించారు?
1) కలకత్తా 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) బొంబాయి

**37.** కింది వాటిలో బాబూ రాజేంద్రప్రసాద్ రచన ఏది?
1) హిస్టరీ ఆఫ్ చంపారన్ సత్యాగ్రహ
2) ఇండియా డివైడెడ్
3) ఎట్ ది ఫీట్ ఆఫ్ మహాత్మా
4) పైవన్నీ

**38.** కింది వాటిలో సరైన జత ఏది?
1) రెగ్యులేటింగ్ చట్టం –1773
2) పిట్ ఇండియా చట్టం –1784
3) భారత ప్రభుత్వ చట్టం –1935
4) పైవన్నీ సరైనవే

**39.** 'రాజర్షి' అనేది ఎవరి బిరుదు?
1) జె.బి. కృపలానీ
2) పురుషోత్తమదాస్ టాండన్
3) స్వామిరామానంద తీర్థ
4) బులుసు రామమూర్తి

**40.** 'నల్లమందు కమిషన్'కు అధ్యక్షుడు ఎవరు?
1) రిచర్డ్ స్ట్రాచీ 2) మెక్‌లాగన్
3) ఫ్రేజర్ 4) జాన్ సార్జెంట్

**41.** తన రచనల ద్వారా 'భారతదేశ చార్లెస్ డికెన్స్' అని కీర్తి పొందిన వారెవరు?
1) జిడ్డు కృష్ణమూర్తి
2) హరినారాయణ ఆప్టే
3) ముల్క్‌రాజ్ ఆనంద్
4) హరివంశరాయ్ బచ్చన్

**42.** స్థానిక సంస్థల మాగ్నా కార్టాను రిప్పన్ ఏ తేదీన విడుదల చేశారు?
1) 1882 మే 18
2) 1882 ఏప్రిల్ 21
3) 1884 మార్చి 19
4) 1881 జనవరి 29

**43.** సంతాలులను తీవ్రంగా ఆర్థిక దోపిడికి గురిచేసిన వడ్డీ వ్యాపారులు ఎవరు?
1) పిండారీలు 2) ఠగ్గులు
3) ఆయగార్లు 4) డికూలు

**44.** 'నా సత్యశోధన' (My Search for Truth) అనేది ఎవరి ఆత్మకథ?
1) మదన్ మోహన్ మాలవ్య
2) శ్రీమతి సరోజినీ నాయుడు
3) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
4) సి. రాజగోపాలా చారి

**45.** 'నేషనల్ హెరాల్డ్' పత్రికను జవహర్‌లాల్ నెహ్రూ ఎప్పుడు స్థాపించారు?
1) 1929 2) 1936
3) 1938 4) 1942

**46.** శారదా చట్టాన్ని ప్రవేశపెట్టిన సమయంలో భారతదేశ రాజప్రతినిధి ఎవరు?
1) లార్డ్ రెండో హార్డింజ్
2) లార్డ్ వేవెల్ 3) లార్డ్ రీడింగ్
4) లార్డ్ ఇర్విన్

**47.** 'ప్రతి ఊరికి ఒక పాఠశాల' అనే ఉద్యమం ఎవరు ప్రారంభించారు?
1) న్యాపతి సుబ్బారావు
2) భాగ్యరెడ్డి వర్మ 3) బండి గోపాలరెడ్డి
4) సి.ఆర్. రెడ్డి

**48.** బ్రిటిషర్లపై తిరుగుబాటు చేసిన 'దివాన్ మణిరాం దత్తా' ఏ ప్రాంతానికి చెందిన వారు?
1) అస్సాం 2) మైసూర్
3) ఒడిశా 4) ట్రావెన్‌కోర్

**49.** 1946లో భారతీయ వైద్య విద్యలో చేపట్టాల్సిన మార్పులను ప్రస్తావించిన కమిటీ ఏది?
1) హంటర్ కమిటీ
2) మెక్ డోనాల్డ్ కమిటీ
3) సర్ జోసెఫ్ బోర్ కమిటీ
4) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కమిటీ

**50.** జాబ్ చార్నాక్ అభివృద్ధి చేసిన పట్టణం ఏది?
1) చిన్సూర 2) ముర్షిదాబాద్
3) కాశీం బజార్ 4) కలకత్తా

**51.** బెంగాల్ ప్రాంతంలో డచ్చివారి ప్రధాన వాణిజ్య కేంద్రం ఏది?
1) కటక్ 2) కలకత్తా
3) శ్రీరాంపూర్ 4) చిన్సూర

**52.** 'దేశరత్న' అని ఎవరిని పిలిచేవారు?
1) బాబూ జగ్జీవన్‌రామ్
2) మదన్ మోహన్ మాలవ్యా
3) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్
4) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్

**53.** అధికారాలను రిజర్వ్‌డ్, ట్రాన్స్‌ఫర్డ్ జాబితాలుగా విభజించిన చట్టం ఏది?
1) 1909 మింటో–మార్లే చట్టం
2) 1919 మాంటేగ్–చేమ్స్‌ఫర్డ్ చట్టం
3) 1935 భారత ప్రభుత్వ చట్టం
4) 1773 రెగ్యులేటింగ్ చట్టం

**54.** 'మద్రాస్ ప్రెసిడెన్సీ'ని ఏర్పాటు చేసిన వారెవరు?
1) రాబర్ట్ క్లైవ్ 2) వెల్లస్లీ
3) కార్న్ వాలీస్
4) వారన్ హేస్టింగ్స్

**55.** మాగంటి అన్నపూర్ణమ్మ 'మోహన్‌దాస్ ఖద్దర్ పరిశ్రమ'ను ఎక్కడ స్థాపించారు?
1) ఏలూరు 2) బాపట్ల
3) మచిలీపట్నం 4) రాజమండ్రి

**56.** జీనత్‌మహల్ ఎవరి భార్య?
1) నానాసాహెబ్
2) రెండో బహదూర్‌షా
3) కున్వర్ సింగ్ 4) తాంతియా తోపే

**57.** కలకత్తా, బొంబాయి, మద్రాస్ హైకోర్టులను ఏ వైస్రాయ్ కాలంలో స్థాపించారు?
1) ఎల్గిన్ 2) మేయో
3) జాన్ లారెన్స్ 4) లిట్టన్

**58.** 'అమృత బజార్' పత్రిక స్థాపకుడెవరు?
1) శిశిర్ కుమార్ ఘోష్
2) అరవింద ఘోష్
3) బి.జి. తిలక్ 4) ఆర్.సి.దత్

## సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 1 | 3) 2 | 4) 2 | 5) 1 |
| 6) 3 | 7) 1 | 8) 3 | 9) 3 | 10) 2 |
| 11) 1 | 12) 3 | 13) 4 | 14) 2 | 15) 1 |
| 16) 2 | 17) 1 | 18) 4 | 19) 1 | 20) 3 |
| 21) 2 | 22) 2 | 23) 3 | 24) 1 | 25) 1 |
| 26) 1 | 27) 3 | 28) 3 | 29) 2 | 30) 1 |
| 31) 4 | 32) 1 | 33) 3 | 34) 3 | 35) 2 |
| 36) 3 | 37) 4 | 38) 4 | 39) 2 | 40) 1 |
| 41) 3 | 42) 1 | 43) 4 | 44) 3 | 45) 3 |
| 46) 4 | 47) 4 | 48) 1 | 49) 3 | 50) 4 |
| 51) 4 | 52) 3 | 53) 2 | 54) 2 | 55) 1 |
| 56) 2 | 57) 1 | 58) 1 | | |